# జానకి కలగనలేదు రాముని సతి కాగలనని ఏనాడు..

**చిత్రం: రాజ్ కుమార్ (1969)**

**పాడినవారు: S P బాలు, P సుశీల**

**గీతరచయిత: ఆచార్య ఆత్రేయ**

**సంగీతం: ఇళయరాజా**

---

**పల్లవి:**

జానకి కలగనలేదు రాముని సతి కాగలనని ఏనాడు..

రాముడు అనుకోలేదు జానకి పతి కాగలనని ఆనాడు..

ఆనాడు ఎవరూ అనుకోనిదీ.. ఈనాడు మనకూ నిజమైనదీ..

ఆ రామాయణం.. మనజీవన పారాయణం!!

రాముడు అనుకోలేదు జానకి పతి కాగలనని ఆనాడు..

**చరణం 1:**

చెలి మనసే శివధనుసైనది.. తొలిచూపుల వశమైనది..

వలపు స్వయంవరమైనపుడు.. గెలువనిది ఏది??

ఒక బాణము ఒక భార్యన్నది.. శ్రీరాముని స్థిర యశమైనది

శ్రీవారు ఆ వరమిస్తే.. సిరులన్నీ నావి!!

తొలి చుక్కవు నీవే.. చుక్కానివి నీవే!!

తుది దాకా నీవే.. మరుజన్మకు నీవే!!

ఆ ఆ అ అ.. ఆ ఆ అ అ.. ఆ ఆ అ అ.. ఆ..

జానకి కలగనలేదు రాముని సతి కాగలనని ఏనాడు..

రాముడు అనుకోలేదు జానకి పతి కాగలనని ఆనాడు..

**చరణం 2:**

సహవాసం మనకు నివాసం.. సరిహద్దు నీలాకాశం

ప్రతి పొద్దు ప్రణయావేశం.. పెదవులపై హాసం..

సుమసారం మన సంసారం.. మణిహారం మన మమకారం

ప్రతి రోజూ ఒక శ్రీకారం.. పరవశ శృంగారం..

గతమంటే నీవే.. కథకానిది నీవే!!

కలలన్ని నావే.. కలకాలం నీవే!!

ఆ ఆ అ అ.. ఆ ఆ అ అ.. ఆ ఆ అ అ.. ఆ

రాముడు అనుకోలేదు జానకి పతి కాగలనని ఆనాడు..

జానకి కలగనలేదు రాముని సతి కాగలనని ఏనాడు..

ఆనాడు ఎవరూ అనుకోనిదీ.. ఈనాడు మనకూ నిజమైనదీ..

ఆ రామాయణం.. మనజీవన పారాయణం!!

లాలల లాలలాల.. లాలల లాలలాల.. లా లా లా

లాలల లాలలాల.. లాలల లాలలాల.. లా లా లా